

డ్రైనేజీలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ వద్ద డ్రైనేజీలో గుర్తు తెలియని సుమారు 45 నుండి 50 సంవత్సరాలు కలిగిన మగ వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ వర్గాలు ఓ ప్రకటనలో తెలియజేశారు మృతుడు నల్ల రంగు ఫుల్ ప్యాంటు, నల్ల రంగు రంగు ఫుల్ హాండ్స్ చొక్కా నిలువు గీతలు ధరించి వున్నాడని అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ వద్ద ప్రాంగణం లో మృతుడిని గుర్తించడమయినదని, ఇతని ఆచూకీ తెలిసిన వారు చోడవరం పోలీసులకు ఈ క్రింది నంబర్లకు తెలియజేయవలసిందిగా కోరారు. చోడవరం పోలీస్ స్టేషన్ సి.ఐ 9440796090, ఎస్సై-1-9492952555, ఎస్సై-2-814293693 పోలీస్‌స్టేషన్ ల్యాండ్ లైన్ నెంబర్-08934245033లకు తెలియజేయవలసిందిగా కోరారు.

శివాలయం నిర్మాణానికి రూ. 66,616లు విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం పునఃనిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన పెన్నం సూర్యనారాయణ మూర్తి వారి కుమారులు వెంకటేష్, ప్రసాద్, రామకృష్ణ రూ. 66,616 ఆర్థిక సహాయం శుక్రవారం శివాలయం ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా పెన్నం సూర్యనారాయణ మూర్తి కుమారులు వెంకటేష్, ప్రసాద్, రామకృష్ణలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి ప్రకాష్, దంగేటి నాని, గెద్దం కృష్ణ, బర్ల రమణ, ఎస్.నాయుడు, పెన్నాం శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దఉప్పలంలో కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో పెద్ద ఉప్పలం గ్రామంలోని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే నీతి ఆయోగ్ కు సంబంధించి కేంద్ర బృందం సర్వే నిర్వహించారు. శుక్రవారం గ్రామంలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న పథకాలపై పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ,గ్రామ సడక్ యోజన, రూరల్ లైవ్లి హుడ్ మిషన్ ప్రధానమంత్రి గ్రామ స్వరాజ్ అభియాన్, జాతీయ సామాజిక భద్రత పెన్షన్ స్కీమ్, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తదితర పథకాల అమలపై సర్వే బృందాలు విడివిడిగా తిరిగి లబ్ధిదారుల నుంచి తెలుసుకున్న విషయాలను ఆన్ లైన్‌లో నమోదు చేసుకున్నారు. అనంతరము గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపిడిఓ సత్యనారాయణ సంబోధి రీసెర్చ్ బృందం సభ్యులు వికాస్ మల్కర్, సంధ్యారాణి, భానుచందర్, లోకేష్, లక్ష్మి, సంధ్య, ఎస్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎరకయ్య, వెలుగు ఏపీఎం శివప్రసాద్ ,మండల వ్యవసాయ అధికారి సౌజన్య, హౌసింగ్ డిఇ విధేయుడు, సర్పంచ్ కోశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-మాకవరపాలెం : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మీ ఆదేశించారు. పైడిపాల సచివాలయాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయం రికార్డులను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరాతీశారు. ప్రజలకు నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు స్కూల్ బస్సులకు జరిమానా

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలోని రింగ్ రోడ్డు వద్ద,రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసులు ఉమ్మడిగా స్కూల్ బస్సుల తనిఖీ చేశారు. 15 స్కూల్ బస్సులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించగా కొన్ని బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి 5 స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు జరిమానాలు విధించినట్లు తెలిపారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి తనిఖీలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తాము. అన్ని విద్యా సంస్థలు తమ బస్సులను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. తనిఖీలలో జిల్లా రవాణా శాఖ అధికారులు రమణ, గోపికృష్ణ, అమృత గ్రీష్మ, గీత, కావ్య పాటు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్సై శేఖరం పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా ద్వారాకానగరం

- ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి లేని అధికారులు, పాలకులు
- పట్టణంలోని చెత్తనంతటినీ తరలిస్తున్న మేజర్ పంచాయితీ
- పంచాయితీ తగలబెడుతున్న చెత్త, గార్బేజుతో ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ముంట
- రాత్రి పగలు తేడా లేకుండా చెత్తను తగల బెడుతున్న పంచాయితీ

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మేజర్ పంచాయితి పట్టణంలోని చెత్త, గార్బేజు నంతటినీ తరలిస్తూ ద్వారాకా నగరం ను డంపింగ్ యార్డు గా మారుస్తున్నారని ప్రజా, మహిళా సంఘాలు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ డంపింగ్ చేస్తున్న చెత్త, గార్బేజు తో గుట్టలుగా పేరుకుపోయి బాలాజీ నగర్, ద్వారాకా నగరం వెళ్లేందుకు దారులన్నీ మూతపడ్డాయి. రాత్రి, పగలు తేడా లేకుండా పంచాయితి తగలు బెడుతున్న చెత్త, గార్బేజు పొగతో ప్రతిరోజూ కోనాం గెస్ట్ హౌస్ పరిసరాలు, ద్వారాకా నగరం, బాలాజీ నగర్, దుర్గా కోలనీ, పిల్లా వారి తోట ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఆరోగ్యాలు క్షీణిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన అధికారులు, పాలకులు ప్రజల ఆరోగ్యం మంట కలిసేలా చేస్తున్న చర్యలపై ప్రజా, మహిళ, ప్రజారోగ్య పరిరక్షణ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు దుయ్య పడుతున్నారు. ప్రజాఆరోగ్య పరిసరాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న చెత్త, గార్బేజ్ ల తరలింపు, తగలబెట్టడం వంటి చర్యలు పై పంచాయితీ, ఉన్నత అధికారులు తగిన చర్యలు గైకొని, పా(డి)డై పోతున్న ప్రజారోగ్యం పై తగిన శ్రద్ధ తీసుకొని, ప్రజారోగ్యం పరిసరాలు పరిరక్షించవలసిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన ప్రాంతాల్లో పండే అన్ని పంటలకు ఆర్గానిక్ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేయాలి

- తిరుపతి టికెట్ల జారీ కేంద్రాలను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలి
- తెలుగు పండిత్ ను రిక్రూట్మెంట్ చేయాలి
- అసెంబ్లీలో "కొణతాల"

విశాలాంధ్ర-అనకాపల్లి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అసెంబ్లీ సాక్షిగా అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అసెంబ్లీలో కొణతాల లేవనెత్తిన సమస్యలను పరిశీలిస్తే..గిరిజన ప్రాంతాల్లో పండే అన్నీ కూడా కాఫీ తో పాటు పసుపు, చింతపండు, అల్లం, ఆపిల్, డ్రాగన్ ఫ్రూట్, మిరియాలు తో పాటు ఆ ప్రాంతంలో పండే ఇతర వాటికి కూడా ఆర్గానిక్ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత నెలలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ వచ్చినందుకు ధన్యవాదాలు తెలియపరుస్తూ గత ప్రభుత్వంలో దైవత్వం పోయి తిరుపతి నీ వ్యాపార ప్రాంతంగా తయారు చేశారని అన్నారు. దురదృష్టం సాతు మొన్న వైకుంఠ ఏకాదశి టికెట్లు జారీ చేసే సమయంలో తొక్కిసలాటలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. పశ్చాతాపంతో సంతాపం తెలియ పరచడమే కాకుండా భవిష్యత్తులో అటువంటివి జరక్కుండా ఉండాలంటే టికెట్స్ ఇచ్చేటప్పుడు ఒకే దగ్గర కౌంటర్ పెట్టే పరిస్థితి కాకుండా అన్ని జిల్లాల్లోనూ అన్ని ప్రాంతాల్లోనూ కౌంటర్లను, టిటిడి ఆఫీస్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏ జిల్లాలో అయితే కలియుగ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామి ఆలయాలు లేవో ఆ జిల్లాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయాలను నిర్మించాలని కోరారు.గత ప్రభుత్వంలో స్కూల్ కిట్స్ లో 300 కోట్ల రూపాయలు దోచుకున్నట్లు ఉన్నాయని, ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్న గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 36 కోట్లు మిగులు వచ్చిందని తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలలో 4000 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలియజేశారు. ఆ ఖాళీలను మళ్లీ భర్తీ చేయాలని తెలిపారు. అదేవిధంగా తెలుగు మీడియం పూర్తిస్థాయిలో అమలు పరుస్తున్నారు లేదా అని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే చాలా కాలంగా తెలుగు పండిట్స్ రిక్రూట్మెంట్ ని ఆపేశారు మళ్లీ తిరిగి తెలుగు పండిట్స్ రిక్రూట్మెంట్ చేయాలని కోరారు. ప్రస్తుతం టీచింగ్ వ్యవస్థ 42 గంటలు ఉంది గతంలో 32 ఉండేది దాన్ని గత ప్రభుత్వం పెంచడం వల్ల క్వాలిటీ టీచింగ్ తగ్గిపోయిందని తెలిపారు. దీనిని మళ్లీ పునరుద్ధరించాలని అసెంబ్లీ దృష్టికి కొణతాల తీసుకువెళ్లారు.

పేరు గొప్ప... ఊరు దిబ్బ మాదిరిగా ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి తీరు

అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు

విశాలాంధ్ర-అనకాపల్లి : జిల్లా కేంద్రంలో గల ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి పేరు గొప్ప ఊరిదిబ్బ మాదిరిగా ఉందని అఖిలభారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు అన్నారు.ఎన్టీఆర్ జిల్లా ఆస్పత్రిని శుక్రవారం సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వియ్యపు రాజు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో గర్భిణి స్త్రీల ప్రసవం సమయాలలో వచ్చే సహాయకులకు విశ్రాంతి స్థలాన్ని మరమ్మతులు చేసి పారిశుద్ధ్య లోపాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం గదిల దగ్గర పీజర్ బాక్సులను ఏర్పాటు చేయాలని కోరారు. పేరుకే జిల్లా ఆస్పత్రి ఒకే రోజు ప్రమాదాల ద్వారానో లేదా ఇతర కారణాలతో పదుల సంఖ్యలో మరణించినట్లయితే వేరే రాష్ట్రం వాళ్ళయినా ఇక్కడికి కనీసం వాళ్ల బాడీలను గుర్తించేదాకైనా సురక్షితంగా కాపాడలేనటువంటి పరిస్థితుల్లో జిల్లా ఆస్పత్రి ఉందని అన్నారు. ప్రభుత్వాలు మారిన ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం అధికారులు విఫలం చెందారని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. ట్రైనింగ్ స్టూడెంట్ లతో కాలయాపన మానుకోవాలని పూర్తిస్థాయిలో నియామకాలు చేపట్టి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. జిల్లాలో క్వారీ క్రసర్ల ప్రాంతాలలో అధిక సంఖ్యలో కిడ్నీ బాధితులు మరణించినప్పటికీ వివిధ ప్రాంతాలలో పరీక్షలు నిర్వహించిన బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని గుర్తించినప్పటికీ కూడా జిల్లాలో ఒక డయాలసిస్ సెంటరు కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే జిల్లా సెంటర్లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం : జనసేన నేత 'బోడపాటి'

విశాలాంధ్ర-నక్కపల్లి : కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కేంద్రంగా మార్చి 14వ తేదీన జరిగే జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్క జనసేన కార్యకర్త పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అభిమానులు విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు పిలుపునిచ్చారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 14న పిఠాపురం చిత్రాడ వద్ద రాష్ట్ర పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వివిధ కమిటీలు నియమించారని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా 10 తేదీన సోమవారం సాయంత్రం పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం గొడిచెర్ల ప్రాంతంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సమావేశానికి విశాఖ ఉమ్మడి జిల్లాల నాయకులు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి జనసేన పార్టీ రాజకీయ వ్యవహార కమిటీ బాధ్యులు ప్రస్తుత పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరవుతారని అన్నారు. ప్రతి జనసైనికులు అన్ని నియోజకవర్గాల నాయకులు భాగస్వామి కావాలని కోరారు. ఈ సందర్భంగా శివ దత్తు ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. నియోజవర్గంలో మరొక నూతన జనసేన పార్టీకార్యాలయం కోటవురట్ల ప్రాంతంలో ప్రారంభించనున్నామని చెప్పారు. ఆరోజు నుంచే అక్కడ జనవాణి కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమం మంగళగిరి కార్యాలయానికి అనుసంధానంగా జరుగుతుందని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి సమస్యకు పరిష్కార దశగా పనిచేసే ఈ కార్యక్రమం మంగళగిరిలో ఉన్న ప్రధాన జనసేన పార్టీ కార్యాలయంకు అనుసంధానం చేయబడుతుందని తెలిపారు. ఆయనతోపాటు జనసైనికులు రాజు గంట నరసింగరావు పాము గణేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పరవాడ : అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా పరవాడ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పరిసరాల శుభ్రతను నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ పాటించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను సమీక్షించి, వాటి పురోగతిపై సమగ్రంగా పరిశీలించారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి వినియోగదారుల వివరాలను సేకరించి వారిపై నిఘా పెట్టాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులను కౌన్సిలింగ్ చేయడంతో పాటు, వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. నేరాల నివారణకు గస్తీ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలలో జరిగే ప్రమాదాల పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు (మహిళా పోలీస్‌లు)తో కలిసి స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, ఇన్‌స్పెక్టర్ ఆర్.మల్లికార్జున రావు, ఎస్సైలు కృష్ణారావు, మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీదేవి గోపురానికి లక్ష రూపాయలు విరాళం

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల శ్రీదేవి ఆలయ గర్భగుడి పై భాగంలో నూతనంగా నిర్మిస్తున్న గోపురానికి మాడుగులకు చెందిన వైసీపీ పట్టణ అధ్యక్షులు టమ్మిశెట్టి శ్రీనివాస రావు, శ్రీదేవి గోపురం నిర్మాణానికి తన తల్లి జయలక్ష్మి చేతులు మీదుగా లక్ష వెయ్యి 116 రూపాయలను విరాళంగా ఆలయ కార్యదర్శి అన్నంనీడి ప్రసాదరావుకు అందించారు. అనంతరం టమ్మిశెట్టి శ్రీనివాసరావు దంపతులను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి ఆలయ గౌరవ అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఆలయ అధ్యక్షులు ఎస్వి.కొండలరావు, పంచాయతీ వార్డు మెంబర్ ఎన్.కనకదుర్గ, రాఖీ శ్రీను, ఉగ్గిన వెంకట్రావు, మెకానిక్ ప్రసాద్, బత్తుల యల్లారావుతో పాటు మోటార్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-పాయకరావుపేట : తడి, పొడి చెత్త సేకరణపై మండలంలోని గుంటపల్లి, మంగవరం, కేశవరం, రాజవరం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్గించినట్లు ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖరరావు తెలిపారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందజేశామన్నారు. పంచాయతీల్లో మార్చి నెలాఖరు నాటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామని చంద్రశేఖరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునీత, కొండారావు, సత్యనారాయణ, వీరకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా జిల్లాలోని మహిళలందరికీ జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళ జీవితంలో ప్రతి రోజు పండుగ కావాలని ఆకాక్షించారు. సమాజంలో ప్రతి మహిళ వారి కోరికలు, లక్ష్యాలను నెరవేర్చుకొనేలా కుటుంబ సభ్యులు సహాయపడాలని, చదువు, ఉద్యోగాలలో వారిని ప్రోత్సహించాలని కోరారు. నేడు అన్నిరంగాలలో మహిళలు ముందుంటున్నారని, రాజకీయ, విద్య, న్యాయ, వైద్య, రక్షణ, పరిపాలనా, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, కళలు, ఆటలు, పారిశ్రామిక, వ్యవసాయం వంటి అనేక రంగాలలో ఉన్నతంగా రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి బాలికకు విద్యను అందించాలని, మహిళకు ఉన్నత స్థానాన్ని ఇవ్వాలని, వారి మాటకు గౌరవాన్నివ్వాలన్నారు. మహిళను గౌరవించిన సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు.

సనాతన ధర్మం పేరుతో మహిళల హక్కులు కాలరాసే కుట్ర

ఏపీ మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వరి

విశాలాంధ్ర-అనకాపల్లి : సనాతన ధర్మం పేరుతో వందేళ్ళుగా మహిళలపై జరిగిన అణచివేత, వివక్ష పై పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసే కుట్ర జరుగుతుందని ఏపి మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి పరమేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలో రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వరి మాట్లాడుతూ. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సనాతన ధర్మం రక్షణ అంటున్నారని అయితే భర్త చనిపోయిన స్త్రీని మంటల్లో వేసేయలా, స్త్రీ వంటిల్లు దాటి రాకూడదా అని ప్రశ్నించారు. దేవుడిపై భక్తికి సనాతన ధర్మంకి చాలా తేడా ఉందని ప్రభుత్వ పెద్దలు ఈ తేడా గమనించి మహిళా హక్కులపై చట్ట బద్ధంగా ఉండాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి,పి. నారాయణమ్మ, జి. లక్ష్మి, తులసి, కే .లక్ష్మి, సరస్వతి, కే.వర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ హయంలోనే గొప్పూరు-కొన్నెంపూడి రోడ్డు మంజూరు

విశాలాంధ్ర-చీడికాడ : వైసిపి ప్రభుత్వం హయాంలోనే విబి పేట నుండి గొప్పూరు కొన్నెంపూడి తారు రోడ్డు మంజూర అయిందని సిడిసి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి అన్నారు. మండలంలో విబి పేట గ్రామంలో మూడు గ్రామాల గిరిజనలుతో కలిసి వైసీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది టిడిపి నాయకులు విబి పేట నుండి కొన్నెంపూడి గొప్పురు తారు రోడ్డుకు ఐదు కోట్ల 65 లక్షలు మంజూరు చేశామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు వైసిపి ప్రభుత్వం లో అప్పటి మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిఎంసివై నుండి ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు టీడీపీ నాయకులు ఈనిధులను తామే తెచ్చునట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు ఇప్పుడు ప్రభుత్వం ఆ నిధులు మంజూరు చేస్తే ప్రొసిడింగ్ కాఫీ చూపించాలని వారు డిమాండ్ చేశారు జల్ మిషన్ గత ప్రభుత్వం కొన్ని గ్రామాలకు మంజూరు చేసిన నిధులు కూడా తాము మంజూరు చేసిన నిధులు కూడా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు మీరు చేసిన అభివృద్ధిపై గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిపై తాము బహిరంగ చర్చ కు సిద్ధంగా ఉన్నామని వారు అన్నారు ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు సర్పంచ్ లు వంటాకు నరసింహామూర్తి చుక్క అప్పలనాయుడు మాజీ సర్పంచ్ పోతల రమణ ఈర్ల చైతన్య ఎంపీటీసీ దేవి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8 నుండి పీ-4 సర్వే ప్రారంభం : ఎంపీడీవో పద్మజ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఈనెల 8 నుండి 18 వరకు పి ఫోర్ సర్వే ప్రారంభమవుతుందని స్థానిక ఎంపీడీవో పి. పద్మజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టిసిపేషన్ సర్వే ద్వారా రాష్ట్రంలో 20 శాతం మంది పేదలను గుర్తించి వారి స్థితిగతులను మెరుగుపరచడమే ఈ పి ఫోర్ సర్వే ముఖ్య ఉద్దేశమని అన్నారు. గత ప్రభుత్వంలో 20 శాతం మంది పేదలను గుర్తించారని అయితే కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బంది ద్వారా ఈ సర్వేను నిర్వహించి అసలైన పేదలను గుర్తించి,ఈ సమాచారాన్ని టాప్ పొజిషన్లో ఉన్న 10 శాతం మందికి అందిస్తారన్నారు. ఈ ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది ధనిక వర్గాల నుండి సి ఎస్ ఆర్ నిధులు సమకూర్చి పేదల స్థితిగతులను మెరుగుపరచాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఈ నెల 18 వరకు ఈ సర్వే నిర్వహించి, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి, గ్రామసభలలో 20 శాతం మంది పేదలను గుర్తించడం జరుగుతుందన్నారు.

న్యాయమైన భూ వివాదాలు, భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి

విశాలాంధ్ర-కశింకోట : న్యాయమైన భూ వివాదాలు, భూ సమస్యలు పరిష్కారానికి కమిటీ చర్యలు తీసుకుంటుందని మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీసుభాషిణి అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మండలంలోని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే మండల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ వివాదాలు, భూ సమస్యలు తదితర అంశాలపై పోలీసులకు ముగ్గురు ఇరువర్గాలు అందిన ఫిర్యాదులను పరిశీలించి ఇరువర్గాలకు న్యాయం చేయడం కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వంగలపూడి రవి కుమార్, డిప్యూటీ తహసీల్దర్ కుమార్ స్వామి, ఎస్ఐ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం, అధికారులు స్పందించి న్యాయం చేయాలి

తప్పుడు ధృవపత్రాలు సృష్టించిన, సహకరించిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట : తమకు చెందిన రూ.10కోట్లు విలువైన భూమిని ఇతరులు తప్పుడు ధృవపత్రాలు సమర్పిస్తే దానికి రెవెన్యూ అధికారులు సహకరించారని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన పదిలం సీతయ్యమ్మ, మేడిశెట్టి సూర్యనారాయణ తెలిపారు. కోర్టులో ఉన్న భూమికి జాయింట్ కలెక్టర్ ఆదేశాలను భేఖాతరు చేసి 1బి, ఎల్‌పి నెంబరు, ఖాతా నెంబరు, అడంగల్ ఇచ్చిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీతయ్యమ్మ, సూర్యనారాయణ స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ నామవరం రెవెన్యూ పరిధిలో సీతయ్యమ్మకు చెందిన 10.70 ఎకరాల భూమికి పదిలం వెంకటేశ్వరరావు, పదిలం అప్పన్నబాబు అనే వారు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి కోర్టులో కేసు వేయగా వృద్ధాప్యం వల్ల కోర్టు చుట్టూ తిరగక పోవడం వల్ల ఎక్స్ పార్టీ డిక్రీ పొందారని తెలిపారు. దీనిపై తాను కోర్టును ఆశ్రయించానని, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా కోర్టులో ఉన్న భూమి తాలూకు సర్వే నెంబర్లను కోర్టు ఆదేశాలు వచ్చే వరకు హోల్డ్‌లో రెడ్ మార్క్‌లో ఉంచాలని ఆదేశించారని తెలిపారు. అయితే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేసిన రెవెన్యూ అధికారులు ధృవపత్రాలు ఇచ్చారని తెలిపారు. ఇప్పటి వరకు తన వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్లు, పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని తెలిపారు. కోర్టులో ఉండగా, జేసి ఆదేశాలను పాయకరావుపేట రెవెన్యూ అధికారులు లెక్క చేయలేదని, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పీఎల్‌పురం పరిధిలో ఉన్న 3.99ఎకరాలు తమకు చెందిన భూమికి కూడా రెవెన్యూ రికార్డులు మార్చి, 1బి, ఎల్‌పి నెంబర్లు, ఖాతా నెంబర్లు, అడంగల్ ఇచ్చారని మేడిశెట్టి సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తన తరుపున, తన వందేళ్ల పైబడిన అమ్మమ్మ తరుపున 12ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి న్యాయం చేయాలని పదిలం సీతయ్యమ్మ, మేడిశెట్టి సూర్యనారాయణ కోరారు.

మోటార్ సైకిల్ దొంగలను పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం పోలీసు స్టేషన్ పరిధిలో దొంగలించబడిన రెండు మోటార్ సైకిల్ ను నిందితుల నుండి రికవరీ చేసి, వారిలో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్టేషన్ పోలీసులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పోలీసులు తెలిపిన తెలిపిన వివరాల్లోకి వెళితే క్రైమ్ నెంబర్ 50/2025 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్. యాక్ట్ (ఎమ్.ఓ. ఆటో మొబైల్స్-%××%) మరియు 335/2024 యు/ఎస్ 303(2) బి.ఎన్.ఎస్. యాక్ట్ (ఎమ్.ఓ మోటార్ సైకిల్) రెండు కేసులలో దొంగిలించబడిన రెండు మోటార్ సైకిల్ లను ఇద్దరు వ్యక్తులు వద్ద రికవరీ చేసి, వారిలో ఒక ముద్దాయి ని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడమైనదని తెలిపారు. వారిలో ఒకరు (మైనర్) జువైనల్ ను జువైనల్ హెూం కి పంపించినట్లు తెలియజేశారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గొలుగొండ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 8న అనకాపల్లి జిల్లా కేంద్రంలో నియోజవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత తెలిపారు. అనకాపల్లిలో రింగ్ రోడ్డు కార్యాలయంలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలకు ఏడు నియోజకవర్గాల్లో ఉన్న వైఎస్ఆర్సిపి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, అలాగే ఆయా మండలాల అధ్యక్షురాలు అలాగే జిల్లాలో ఉన్న మహిళ ప్రజా ప్రతినిధులు మహిళ నాయకులు హాజరుకావాలని ఆమె సందర్భంగా తెలియజేశారు.

పరవాడ : పోరాటాలతోనే మహిళాహక్కులను సాధించుకోవచ్చని, నేటి సమాజంలో మహిళలు వివక్షతకు గురవుతూనే ఉన్నారని ఐద్వా జిల్లా కార్యదర్శి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ కోడ్సోగృహ సముదాయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలో సగ భాగం మహిళలు ఉన్నా నేటికీ సమాన హక్కులు పొంద లేకపోతున్నారని పేర్కొన్నారు. సమాజంలో నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత, అసమానతలు, హింస మొదలైన సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా)లో ప్రతి మహిళ భాగస్వాములు కావాలని కోరారు. సీఐటీయు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలకు, చిన్నారులకు రక్షణ లేక హింసకు గురవుతున్నారని, మరో పక్క మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నామని చెబుతూ వస్తున్న ప్రభుత్వం మహిళా చట్టాలు ఎందుకు పటిష్టం

చేయలేదని ప్రశ్నించారు. చట్టాలు పటిష్టం చేసి మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా ఈ గృహ సముదాయంలో విద్యుత్, రేషన్ డిపో సమస్యను పరిష్కరించాలని స్థానిక మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బంగారమ్మ, లక్ష్మి, అన్నపూర్ణ, ఇందుమతి, అరుణ, సంతోషి, రాణి, హైమ, సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో

భాగంగా నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ శ్రీవిద్య ఆధ్వర్యంలో సూపర్వైజర్ కే. లలిత సారధ్యంలో శుక్రవారం నక్కపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులచే 2కె మార్థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సమాజంలో వారి యొక్క ప్రాధాన్యత విషయాల పైన పలు సూచనలు చేశారు. ఈ ర్యాలీని ప్రిన్సిపల్ సలీమా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఝాన్సీ, అంగన్వాడి కార్యకర్తలు దుర్గారాణి, వై .లక్ష్మి, ఆశా కార్యకర్త లక్ష్మి, తదితరులు ఉన్నారు.

అచ్యుతాపురం : సమానత్వంతోనే సమాజ అభివృద్ధి అని, మహిళ హక్కులకై పోరాడుదామని ఐద్వా సీఐటియు, నాయకులు అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడిన ప్రతి మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని శుక్రవారం జరిగిన ర్యాలీ, సదస్సులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, మండల కార్యదర్శి కే సోమునాయుడు , ఐద్వా మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి అన్నారు . మహిళా దినోత్సవ స్ఫూర్తికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తూ మహిళా సాధికారత పాలకుల మాటల్లో తప్ప చేతల్లో ఉండటం లేదన్నారు . ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు ఫ్రీ బస్సు ,తల్లికి వందనం అమలు కాలేదు పాలకుల తీరు కారణంగా మహిళ జీవితంలో వెలుగులు లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . మహిళా హక్కుల పరిరక్షణ మహిళా ద్వారానే సాధ్యమని మహిళలు , చిన్నారులపై అకృత్యాలు రోజురోజుకు పెరుగుతూ పెరిగిపోతున్నాయని , పని ప్రదేశంలో లైంగిక వేధింపు నిరోధ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు సత్యవతి , ముత్యాలమ్మ , కాసులమ్మ , మంగమ్మ , వెంకటలక్ష్మి , విజయ , బంగారమ్మ , గంటాలమ్మ తదితరులు పాల్గొన్నారు .

పాయకరావుపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినుల్లో చైతన్యం కలిగించేందుకు పోలీసులు దంగల్ సినిమా ప్రదర్శించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సినిమా ప్రదర్శించి

విద్యార్థినుల్లో వారిలో చైతన్యం తీసుకొచ్చి, పలు సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐ అప్పన్న, ఎస్సై పురుషోత్తం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

చోడవరం : చోడవరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ కమిటీ జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతృ వందనం కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత గురించి సత్యవతి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు సమానమని తన అస్తిత్వాన్ని పోగొట్టుకోకుండా ఉన్నత స్థానానికి ఎదగాలని తెలియజేశారు. మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మాతృ వందనం కళాశాలలో మొదటి స్థానం పొందిన విద్యార్థినుల తల్లిదండ్రులను ఉమెన్ ఎంపవరీ కమిటీ తరపున కళాశాల ప్రిన్సిపాల్ వారి యొక్క తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. నిహారిక తల్లి శ్రీదేవి, హాని తల్లి రాజ్యలక్ష్మి, గాయత్రి తల్లి సీనమ్మ , యమునా తల్లి నాగమణి, ఉషా తల్లి సత్యవతి, లను సన్మానించారు. కార్యక్రమ అనంతరం చోడవరం మహిళా వెటరన్ అథ్లెట్ శ్రీమతి ముత్యం లక్ష్మీ ని మహిళా అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపకులు ఆమెను ఘనంగా సన్మానించారు. లక్ష్మీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను అనేక బహుమతులు పొందినను నా కుటుంబం ప్రోత్సాహంతోనే అని, అలాగని ఆడపిల్లలు పట్టుదలని విశ్వాసాన్ని సడలించుకోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురుష అధ్యాపకులు మహిళా అధ్యాపకులను చిరు సన్మానంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ విముక్తి సంఘటన కార్యదర్శి లక్ష్మీ కుమారి,

విద్యార్థినిలు ఉద్దేశించి తెలియజేశారు. కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వి. మాడుగుల : మహిళ దినోత్సవ సందర్భంగా

మాడుగుల పట్టణంలో ఉన్న అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న మహిళలందరికి మాడుగుల జనసేన పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బండారు అప్పలనాయుడుతో పాటు దంగేటి సూర్యారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాడుగుల పట్టణ జనసైనికులు పాల్గొన్నారు. **గొలుగొండ :** చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట జడ్పీ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, మంచి స్పర్శ చెడు స్పర్శలపై, ఇవి టీజింగ్ చట్టం ,సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ కృష్ణ దేవి పేట సబ్ ఇన్స్పెక్టర్ వై తారకేశ్వరరావు, కృష్ణా దేవి పేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం విద్యార్థులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-చోడవరం : ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో శుక్రవారం మండలంలోని పి.ఎస్ పేట జిల్లా పరిషత్ హై స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న చోడవరం సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షులు వి.గౌరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థినిలకు పోస్కో (పి.ఓ.సి.ఎస్.ఓ) చట్టంపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర నేరాలలో అమలయ్యే చట్టాలు పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమము లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. మీనాక్షి, న్యాయవాదులు కె.సతీష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ-గొలుగొండ : చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి సియాజ్ ఖాన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట జడ్పీ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, మంచి స్పర్శ చెడు స్పర్శలపై, ఇవి టీజింగ్ చట్టం, సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ కృష్ణ దేవి పేట సబ్ ఇన్స్పెక్టర్ వై తారకేశ్వరరావు, కృష్ణాదేవిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం విద్యార్థులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులను డిపిఓ శిరీషరాణి పరిశీలన

విశాలాంధ్ర-నక్కపల్లి : ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ప్రారంభమవుతున్న ఉపమాక వెంకన్న కల్యాణోత్సవం సందర్భంగా ఎంపీడీవో డి సీతారామరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ముమ్మరంగా శానిటేషన్ పనులు చేపట్టారు. జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి శానిటేషన్ పనులు పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్ ,మూర్తి, పివిపి రాజశేఖర్, నరసింహారాజు, నర్సింగరావు, కిరణ్‌లు ఉన్నారు.

ఇసుక దోపిడీపై విచారణ జరిపించండి

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ రమణ

విశాలాంధ్ర-నర్సీపట్నం : ఇసుక దోపిడి పై వెంటనే విచారణ జరిపించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ నర్సీపట్నం ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం జంగాలపల్లి గ్రామంలో భారీ ఎత్తున కోట్ల రూపాయల విలువ చేసే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని దీనిపై విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ ను కోరడం జరిగిందన్నారు. విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు జరుపుతున్న సరే ప్రభుత్వ యంత్రాంగం కనీసం అటువైపు తొంగి చూడడం లేదన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక అని పాలసీ ప్రకటించింది. కానీ వినియోగదారులు ఒక ట్రాక్టర్ ఇసుక 5000 రూపాయలు పైన కొనుగోలు చేస్తున్నారు. జంగాలపల్లి గ్రామం లో సుమారు 30 ఎకరాల్లో ఇసుక మేటలు ప్రభుత్వ భూముల్లో నిల్వ ఉన్నాయి. అనేకసార్లు మైనింగ్ అధికారులు వచ్చి చూశారు. కానీ ఆ ఇసుకను తీయడానికి ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదు. ఎందుకంటే ప్రభుత్వ భూముల్లో ఇసుకను తీయడానికి ఎటువంటి నిబంధనలు లేవు. అదేవిధంగా ఇసుక తీయడం వల్ల అక్కడ పర్యావరణానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నీటి విలువలు కూడా తగ్గిపోతున్నాయి దీనివల్ల ఆ గ్రామంలో తాగు, సాగునీరుకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే

పరిస్థితి రాబోతోంది. ఇసుకను యధేచ్చగా అడ్డు అదుపు లేకుండా చేస్తున్న అటు పోలీస్, రెవెన్యూ, జల వనరుల, పిసిసిబి, మైనింగ్ శాఖల వారు కనీసం పట్టించుకోకుండా వదిలేశారు. తహసిల్దార్ ను వివరణ కోరగా ఉచిత ఇసుకకు పరిమిషన్ ఉందని చెబుతున్నారు. ప్రభుత్వ భూముల్లో ఇసుక తీయుటకు అధికారులు ఏ విధంగా పరిమిషన్ ఇచ్చారో తెలియజేయాలి. అదే సమయంలో పోలీస్ శాఖ అప్పుడప్పుడు ట్రాక్టర్లు పట్టుకొని అపరాధ రుసుము వసూలు చేస్తున్నారు. మరి పర్మిషన్ ఉంటే ఎందుకు పోలీస్ శాఖ వారు అపరాధ రుసుము కట్టించుకుంటున్నారు అర్థం కావడం లేదు. నాయకులు, అధికారులు కొమ్మక్కై కోట్ల రూపాయల ఇసుకను దోపిడీ చేస్తున్న ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. కాబట్టి దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ తెలిపారు.

నమూనా పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-నర్సీపట్నం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన 10వ తరగతి నమూనా పరీక్షకు ఈరోజు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో బహుమతులు ప్రధానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రైనీ డిఎస్పి చైతన్య, మండల విద్యాశాఖ అధికారి తలుపులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ట్రైనీ డీఎస్పీ చైతన్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది ప్రస్తుతం బట్టి చదువులకు మాత్రమే పరిమితం అయిపోతుందని ఈ పద్ధతి మంచిది కాదని ప్రతి విద్యార్థి మేధాశక్తిని పెంచుకునే విధంగా విద్య ఉండాలని అన్నారు. ఈ విధంగా చదివినప్పుడే విద్యార్థులు సమాజం పట్ల అవగాహన బాధ్యత కలిగి ఉంటారని ఈ విధంగా చదువుకొని విద్యార్థులు ఉన్నంత స్థాయికి వెళ్లాలని అన్నారు. మొదటిసారి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు భయాందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి భవిష్యత్తులో ప్రతి రంగంలో ఉన్నంత స్థాయిలో ఉండాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో పరీక్ష భయాన్ని పోగొట్టి వారి యొక్క ప్రతిభను గుర్తించే విధంగా ఇటువంటి నమూనా పరీక్షలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ బృందానికి అభినందనలు తెలియజేసి ఇటువంటి పరీక్షలను ఇంకా నిర్వహించే విద్యార్థులను

చైతన్యపరచాలని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తలుపులు మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరవుతున్న సందర్భంలో విద్యార్థులు ఎక్కువ సమయం చదువుకోడానికి కేటాయించాలని పరీక్షలు బాగా రాసి వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ముఖ్యంగా ఆడపిల్లలు ఇళ్లకే పరిమితం కాకుండా సమాజంలో వారికి ఉన్న అవకాశాలను వారు సద్వినియోగం చేసుకొని ఉన్నంత స్థాయికి వెళ్లాలని అన్నారు ఎందుకంటే ప్రస్తుతం ఆడపిల్లలకు ఎక్కువ శాతం అవకాశాలు ప్రతి రంగంలో కల్పించబడుతున్నాయని యొక్క అవకాశాలను వారు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఎన్నో విజయాలను సాధించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఎస్సై రమేష్, జెడ్ పి గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం మాధవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జి,జీ.ఫణీంద్ర కుమార్, నర్సీపట్నం నియోజవర్గ నాయకులు కిరణ్, విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కల్కి వెంకటేశ్వరస్వామి వార్షిక కళ్యాణోత్సవ మహోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-నక్కపల్లి : నక్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉపమాకలో శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ మహోత్సవం మార్చి 9 నుండి 17 వరకు జరుగనున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కళ్యాణోత్సవానికి తొమ్మిది రోజుల పాటు సుమారు లక్ష మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని, భక్తులకు ఎటువంటి

అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో 300 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు భద్రతను సెక్టార్లుగా విభజించి పర్యవేక్షించనున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం, భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు కళ్యాణ వేదిక, రథోత్సవ మార్గాలు, బంధురు సరస్సు పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, భక్తుల క్యూ లైన్లను సజావుగా, నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మఫ్టీలో పోలీసుల మోహరింపు, గొలుసు దొంగతనాలు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగ్ నియంత్రణ, రహదారి పై వ్యాపారాలను నిరోధించడం, ఆలయ మార్గంలో వాహనాల నిలిపివేత నివారణ, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు జరిగిందని, సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర మానిటరింగ్ కోసం తాత్కాలిక కంట్రోల్ రూం చేస్తామన్నారు. భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు డ్రోన్స్ వినియోగం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, క్యూ లైన్ల భద్రత కోసం బ్యారికేడ్ల ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.బి డిఎస్పీ శ్రీ బి.అప్పారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు, నక్కపల్లి ఇన్‌స్పెక్టర్ కె.కుమార్ స్వామి, నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ, ఐటీ కోర్ ఎస్ఐ సురేష్ బాబు, ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఆరిపాక జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం లక్ష్మీ శెట్టి గోపినాథ్ కుమారుడు ఉదయ్ కుమార్ రెండో వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు గోపీనాథ్ ఆధ్వర్యంలో ఫ్లాంక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ మల్ల యోగి పాల్గొని విద్యార్థులకు ఫ్లాంక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-చీడికాడ : చెరుకు రైతుల సమస్యలు పరుస్కరించాలని సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు అన్నారు మండలంలో అప్పలరాజు పురం చెరకు కాటా వద్ద చెరకు రైతుల సమస్యలు పరిష్కరించాలని వైసీపీ ఆధ్వర్యంలో రైతులు శుక్రవారం వారం నిరసన తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో గోవాడ షుగర్ క్రషింగ్ అంతరాయం లేకుండా జరిగేందన్నారు కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక షుగర్ ఫ్యాక్టరీ తరచూ అంతరాయం కలవడం వల్ల చెరుకు తూనిక కేంద్రాలు వద్ద రోజులు తరబడి చెరుకు నిలిచిపోవడం వల్ల ఎండకు చెరుకు ఎండి దిగుబడి తగ్గిపోతుందన్నారు దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు అలాగే పేమెంట్లు అందక రైతుల ఇబ్బందులు పడుతున్నారు తెలిపారు వెంటనే యాజమాన్యం స్పందించి క్రసింగ్ సక్రమంగా జరిగేటట్టు చూడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి వైస్ ఎంపీపీ ధర్మి శెట్టి స్వాతి కొండబాబు సర్పంచ్ చుక్క అప్పలనాయుడు ఈర్ల చైతన్య గెంజి బాలాజీ రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ వైద్యం అందించాలనే ఉద్దేశ్యమే 'సంచార చికిత్స వైద్యం'

తోటాడ గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మునగపాక: గ్రామంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సంచార చికిత్స కార్యక్రమాన్ని తోటాడ పంచాయతీలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ విమల గిరి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంచార వాహనాల ద్వారా వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆదేశాలతో స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మహాలక్ష్మి,సీహెచ్ఓ యామిని ప్రియాంక,ఏఎన్ఎం రమణి,హెల్త్ అసిస్టెంట్ విశ్వనాధ్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు దూరం : రేబాక మధుబాబు

విశాలాంధ్ర-అనకాపల్లి : సేవా తత్పరుడు అందరిలో సేవా కార్యక్రమాలతో అభ్యుదయ భావాలతో యువతలో సేవాభావాలపై చైతన్యం చేస్తూ ముందుకు వెళ్లేటటువంటి అందరివాడు డివిఎంసి సభ్యులు రేబాక మధుబాబు ఈనెల 10 న జరగబోయే పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉంటున్నానని ఎవరిని కలవడం సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని తెలియజేశారు. రక్తదాన శిబిరం కార్యక్రమం వచ్చే నెలలో చేద్దామని దయచేసి రక్తదాతలు అందరూ సహకరించాలని కోరారు అలాగే దయచేసి కటౌట్‌లవి పెట్టి డబ్బులు వృధా చేయవద్దని మంచి కార్యక్రమాలు ముందున్న రోజుల్లో ఏర్పాటు చేద్దామని ఇప్పుడు చదువుతున్న పిల్లలకు వీలైనంతవరకు దగ్గర్లో ఉన్న హాస్టల్స్ లో పదో తరగతి పిల్లలకు పుస్తకాలు పెన్నాళ్లు పరీక్ష రాసే అట్టలు పంపిణీ చేయాలని వాళ్లలో రానున్న రోజుల్లో విద్యపై అవగాహన కార్యక్రమాలు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలు రాజ్యాంగ విలువలు తెలిసే విధంగా యువతే దేశానికి దిక్సూచి అనే చెప్పే విధంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం తేవాలని రాజకీయాలలోకి యువత రావాలని మంచి ఆలోచనలతో రాజకీయాలను మార్చి నీతివంతమైన పాలన అందించాలని అలాంటివి రావాలంటే చదువుకున్న యువత రాజకీయాల్లోకి ముందడుగు వేసి అభ్యుదయ భావాలతో నడవాలని ఇలాంటివి అందరూ అలవర్చుకోవాలని కోరారు అలాగే పుట్టినరోజు సందర్భంగా అందరికీ ఫోన్ లో అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పరవాడ : పరవాడ మండలం ఈ. బోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సుప్రభాత సేవతో స్వామివారికి మేలుకొలుపు పాడారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, గ్రామ సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు అట్టా సన్యాసి అప్పారావు, బొద్దపు నూకరత్నం, టిఎన్టియుసి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు రొంగలి గోపాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మెడిశెట్టి అప్పారావు తదితరులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గిరి ప్రసాద్, చందక గోవిందరావు, బొద్ధపు రామకృష్ణ, మండల టీడీపీ నాయకులు మెడిశెట్టి బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రోలుగుంటలో పీ-4 సర్వే

విశాలాంధ్ర-రోలుగుంట : రోలుగుంట మండల పరిధిలో శనివారం నుంచి ఈనెల 18వ తేదీ వరకు పీ-4 సర్వే చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఏస్ నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనకు జీరో పేదరికం లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. సర్వే ద్వారా పేదలను గుర్తించి అవసరమగు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. 20% సంబంధిత క్లస్టర్ లాగిన్ కి వచ్చిన వారికి సర్వే చేసి వారి ఆర్థిక పరిస్థితి అంచనా వేసి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో మెరుగైన సహాయం అందించుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెయ్యబోయే ఈ సర్వే కారణంగా ప్రస్తుతం పొందుతున్న పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదని, సర్వే నిమిత్తం వచ్చిన సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.